



జిల్లా సదస్సులో ప్రసంగిస్తున్న మహిళా సమన్వయ కమిటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధనలక్ష్మి

బిక్కు, బిక్కుమంటూ..!

◆ హెచ్‌ఎల్‌ఎంసిపై స్ట్రక్చర్స్ బలహీనం ◆ ఎప్పుడు కుప్పకూలుతాయోనన్న గుబులు



మూడు రోజులు క్రితం బొమ్మనహాల్ మండలం దర్గాహొన్నూరు హెచ్‌ఎల్సీపై కూలిన ఐరన్ బ్రిడ్జి

ప్రజాశక్తి-అనంతపురం ప్రతినిధి

తుంగభద్ర ఎగువ ప్రధాన కాలువపై పోవాలంటేనే బిక్కుబిక్కునే పరిస్థితి నెలకొంది. కాలువపైనున్న నిర్మాణాలు కుప్పకూలుతాయోనని గుబులతో స్థానికులు భయపడిపోతున్నారు. ఏటా ఇవి పడిపోతుండటమే ఇందకు కారణం. గతేడాది రెండు చోట్ల బ్రిడ్జిలు పడిపోయాయి. ఈసారి ఒక బ్రిడ్జి కుప్పకూలింది. ఉన్న మరిన్ని బ్రిడ్జిల పరిస్థితి అదే విధంగా ఉంది.

30 ఏళ్ల క్రితం నాటి పరిస్థితి

తుంగభద్ర ఎగువ ప్రధాన కాలువ బొమ్మనహల్, కణేకల్, విడపనకల్లు మండలాల్లో ఉంటుంది. సుమారు 84 కిలోమీటర్ల మేర ఉంది. ఈ పరిధిలో సుమారు 13 వరకు బ్రిడ్జిలున్నాయి. ఇందులో బొమ్మనహల్ మండలం పరిధిలోనే తొమ్మిది బ్రిడ్జిలున్నాయి. వీటిని కాలువ నిర్మాణ సమయంలో 30 సంవత్సరాల క్రితం నిర్మించినవి. రైతులు పొలాలకు వెళ్లాలంటే కూడా ఇదే ప్రధానంగా ఉన్నాయి. ఇవి లేకపోతే ఆ గ్రామాల పరిధిలో పొలాలకు వెళ్లటం సాధ్యం కాదు. ఈ బ్రిడ్జిలు దాదాపుగా అన్నీ బలహీనపడ్డాయి. ఈ నిర్మాణాలు ఎప్పుడు కూలిపోతాయో అన్నట్టుగా ఉన్నాయి. గతేడాది రెండు బ్రిడ్జిలు కూలిపోయాయి. ఒక బ్రిడ్జి అయితే బొలేరో వాహనంలో కూలీలతో పొలానికెళుతున్న సమయంలో కుప్పకూలింది. అయితే మధ్యలో అది ఆగిపోవడంతో బతికిబయటపడ్డారు. ఈ ఏడాది మంగళవారం నాడు కూడా ఒక వంతెన పడిపోయింది. అయితే ఆ సమయంలో ఎవరూ లేకపోవడంతో ప్రమాదం తప్పింది. తక్కిన బ్రిడ్జీలు ఎప్పుడు కూలుతాయోనన్నట్టుగానే ఉన్నాయి. ఇందులో రెండు బ్రిడ్జిలయితే నిరంతరాయంగా ఆర్టీసీ బస్సులు కూడా నడుస్తున్నాయి. బొమ్మనహల్, గేలిగేర్ గ్రామాల వద్ద ఈ నిర్మాణాలు బలహీనపడి ఉన్నాయి. బస్సు వెలుతున్న సమయంలో ఏదైనా జరిగితే పెద్ద ప్రమాదమే జరిగే అవకాశముంది.

పదేపదే పడుతున్న గండ్లు

గట్ల పరిస్థితి ఇదే తీరుగా ఉండటం గమనార్హం. 2007లో ప్రారంభమైన ఆధునీకరణ పనులు ఇప్పటికీ పూర్తవలేదు. ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఆ పనులను పూర్తిగా రద్దు చేసింది. కనీసం మరమ్మతులు కూడా ఉండటం లేదు. దీంతో ఎప్పుడు ఎక్కడ తెగిపోతాయోనన్న గుబులు నెలకొంది. ఈ ఏడాదే రెండు పర్యాయాలు గట్లు తెగిపోయాయి. ఏటా ఇదే పరిస్థితి నెలకొంది. పూర్తి స్థాయి నీటిని కూడా తీసుకోలేకపోయే పరిస్థితి నెలకొంది.

రూ.33.74 కోట్లతో ప్రతిపాదనలు పంపాం

ప్రధాన కాలువ మరమ్మతులకు ప్రతిపాదనలు పంపించాం. రూ.33.74 కోట్లు ప్రతిపాదనలు పంపించాం. ఇందులో స్ట్రక్చుర్సు, బ్రిడ్జిలు కొన్నిచోట్ల బలహీనపడ్డాయి. వీటి మరమ్మత్తుల కోసం ప్రతిపాదనలు పంపించాం. ప్రభుత్వం నుంచి అనుమతులొచ్చాక వాటిని చేపట్టడం జరుగుతుంది.

రాజశేఖర్,
ఎస్ఇ, హెచ్ఎల్‌సి.

శ్రామిక మహిళల సమస్యలపై చిన్నచూపు

◆ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిర్లక్ష్య వైఖరి
◆ మహిళా ఉద్యోగులు, కార్మికుల సమస్యలపై పోరాటాలు
◆ మహిళా సమన్వయ కమిటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధనలక్ష్మి

ప్రజాశక్తి-గోరంట్ల

వివిధ ప్రభుత్వ, ప్రయివేటు రంగాల్లో పని చేస్తున్న శ్రామిక మహిళా కార్మికుల సమస్యలపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్య వైఖరి అవలంభిస్తున్నాయని మహిళా సమన్వయ కమిటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధనలక్ష్మి విమర్శించారు. గోరంట్ల పట్టణంలోని మైనార్టీ ఫంక్షన్ హాల్‌లో శ్రీ సత్యసాయి జిల్లా శ్రామిక మహిళ జిల్లా సదస్సును సిఐటియు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించారు. ఈ సదస్సులో ధనలక్ష్మితో పాటు సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఇఎస్.వెంకటేష్, జిల్లా ఉపాధ్యక్షుడు ఎం.ఇంతియాజ్‌లు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ధనలక్ష్మి మాట్లాడుతూ శ్రామిక మహిళలకు ప్రయివేటు యాజమాన్యం సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలన్నారు. రాష్ట్రంలో శ్రామిక మహిళలు నాలుగు లక్షల మంది వివిధ రంగాల్లో పనిచేస్తున్నారన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలైన అంగన్వాడీ, ఆశ వర్కర్లు, మధ్యాహ్న భోజన ఏజెన్సీలు, ప్రయివేటు రంగంలో గార్మెంట్స్ పరిశ్రమల్లో మహిళలు అధికంగా పనిచేస్తున్నారని చెప్పారు. ప్రయివేటు యాజమాన్యం మహిళలకు పనిభారం ఎక్కువ పెట్టి, వేతనం తక్కువ ఇస్తోందన్నారు. ఈఎస్ఐ, పిఎఫ్ ప్రమాద బీమాను వర్తింజేయడం లేదని చెప్పారు. మహిళలు పనిచేసే చోట కనీస సౌకర్యాలు కూడా ఉండడం లేదన్నారు. మహిళల శ్రమను దోచుకుంటున్నారని విమర్శించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మహిళలకు ఎన్నో పథకాలు పెట్టామని ప్రచారాలు చేయడం తప్పా, ఆచరణలో చేస్తున్నది శూన్యం అన్నారు. ప్రధాని మోడీ, ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిలు మహిళా ఉద్యోగులు, కార్మికుల పట్ల చిన్నచూపు చూపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మహిళల సమస్యలపై నిరసన తెలపాలని చూస్తే రాష్ట్రంలో 144 సెక్షన్, 30 యాక్ట్ అమలు చేసి ఉద్యమాలను అణిచివేసే కుట్ర జరుగుతోందన్నారు. గ్రీన్ అంబాసిడర్ కార్మికులకు మూడేళ్ల నుంచి వేతనాలు ఇవ్వకుండా శ్రమను దోచుకుంటున్నారని చెప్పారు. రాష్ట్రంలో శ్రామిక మహిళలు ప్రభుత్వాల ఆదుకోకపోవడంతో తీవ్ర సంక్షోభంలో ఉన్నారన్నారు. మహిళలకు పని భారంతో పాటు వేధింపులు అధికంగా ఉన్నాయన్నారు. శ్రమకు తగ్గ వేతనాలు ఇవ్వాలన్నారు. ప్రయివేటు యాజమాన్యం వేధింపులను ఆపాలన్నారు. శ్రామిక మహిళల సమస్యల పరిష్కారం అయ్యేవరకు శ్రామిక మహిళ సమన్వయ కమిటీ ఆధ్వర్యంలో పోరాటాలు నిర్వహిస్తామన్నారు. మున్సిపాల్టీలు, గ్రామపంచాయతీ అంగన్వాడీ, ప్రభుత్వ ఆసుపత్రులు, ప్రయివేటు పరిశ్రమల్లో మహిళా ఉద్యోగులపై వేధింపులను నియంత్రించాలని కోరారు. ప్రభుత్వాలు స్పందించేలా శ్రామిక మహిళల సమస్యలపై దశలవారీగా పోరాటాలు నిర్వహిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో శ్రామిక మహిళా జిల్లా కన్వీనర్ దిల్షాద్, నాయకులు శ్రీదేవి, సౌభాగ్య, మానస, సుబ్బమ్మ, శ్రీదేవి, మంజుల, సిఐటియు జిల్లా అధ్యక్షులు శ్రీనివాసులు, పెడబల్లి బాబా, పెనుగొండ రమేష్, సాంబ, నరసింహులు పాల్గొన్నారు.

జిపిఎస్ బిల్లు ఆమోదం దుర్మార్గం : యుటిఎఫ్

ప్రజాశక్తి-హిందూపురం

ఉద్యోగ ఉపాధ్యాయ ఆకాంక్షలకు వ్యతిరేకంగా జిపిఎస్ బిల్లును శాసనసభలో ఆమోదించడం దుర్మార్గమని సిపిఎస్ ఉద్యోగులకు ఇది చీకటి రోజు అని యుటిఎఫ్ రాష్ట్ర నాయకులు మారుతీ శ్రీనివాస్‌తో పాటు ఉద్యోగ, ఉపాధ్యాయులు ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన జీవో ప్రతులను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా మారుతీ శ్రీనివాస్, ఎపిసిపిఎఈఎ జిల్లా అధ్యక్షులు నాగవర్ధన్ రెడ్డి, హిందూపూర్ తాలూకా అధ్యక్షుడు జనార్ధన్ మాట్లాడుతు పాత పెన్షన్ పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. ఇచ్చిన హామీని అమలు చేయకుండా ఉద్యోగ ఉపాధ్యాయుల భిన్నంగా ముందుకెళుతున్న ప్రభుత్వం తగు మూల్యం చెల్లించక తప్పదన్నారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ నాయకులు చెన్నకేశవులు, ఎపిటిఎఫ్ నాయకులు అంజన మూర్తి, నారాయణస్వామి, నాయకులు సతీష్ బాబు, తిమ్మయ్యతో పాటు ఉద్యోగ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



జిపిఎస్ బిల్లు ప్రతులను చూపిస్తున్న ఉద్యోగ, ఉపాధ్యాయులు

సామాజిక అంశాలపై జాషువా కవిత్వ పోరాటం

కలెక్టర్ పి.అరుణ్ బాబు

ప్రజాశక్తి-పుట్టపర్తి అర్బన్

ప్రముఖ రచయిత, కవి, సాహితీకారుడు, నవయుగ చక్రవర్తి గుర్రం జాషువా సామాజిక అంశాలపై కవిత్వ పోరాటం సాగించిన మహనీయుడుని కలెక్టర్ పి.అరుణ బాబు పేర్కొన్నారు. గురువారం నాడు పుట్టపర్తి కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్‌హాల్లో ప్రముఖ రచయిత, కవి, సాహితీకారుడు గుర్రం జాషువా జయంతి సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళు లు అర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జాషువాకు చిన్నతనం నుంచే సజనాత్మక శక్తి ఉండేదన్నారు. బొమ్మలు గీయడం, పాటలు పాడడం చేసేవాడిని చెప్పారు. ఆయన 36 గ్రంథాలు, మరెన్నో కవితా ఖండికలు రాశారని తెలిపారు. కవితా విశారద, కవికోకిల, నవయుగ చక్రవర్తి, విశ్వకవి సామ్రాట్‌గా బిరుదులు పొందారన్నారు. తెలుగు రాష్ట్రంలో జన్మించిన అతి గొప్ప వ్యక్తుల్లో జాషువా ఒకరన్నారు. డిఆర్ఒ కొండయ్య మాట్లాడుతూ కవి కోకిల బిరుదాంకుతులైన గుర్రం జాషువా ఉపాధ్యా యునిగా, ఆచార్యునిగా, శాసనమండలి సభ్యునిగా పని చేసి గుర్తింపు పొందా రన్నారు. సాహిత్య కారునిగా సామాజిక అసమానతలు, మూఢా చారాలు, దేశభక్తి వంటి అంశాలను ఇతివత్తంగా తీసుకుని అనేక ప్రసిద్ధ రచనలు రచించడం ద్వారా తెలుగు సాహిత్య రంగానికి విశేష సేవలు అందించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సాంఘికసంక్షేమ శాఖ అధికారి శివరంగ ప్రసాద్, డిఆర్‌డిఎ పీడీ నరసయ్య, పశు సంవర్ధక జెడి శుభ దాస్, ఐసిడిఎస్ పీడీ లలిత కుమారి, ఇతర శాఖ అధికారులు పాల్గొన్నారు.



జాషువాకు నివాళులు అర్పిస్తున్న కలెక్టర్ అరుణ్‌బాబు

'జగనన్న ఆరోగ్య సురక్ష' అమలుకు ప్రత్యేక చర్యలు

ప్రజాశక్తి పుట్టపర్తి అర్బన్

జగనన్న ఆరోగ్య సురక్ష పథకం అమలుకు అన్ని చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ జవహర్ రెడ్డి అధికారులను ఆదేశించారు. గురువారం సాయంత్రం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి అన్ని జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఎస్ మాట్లాడుతూ జగనన్న ఆరోగ్య సురక్ష పథకం అమలుకు అన్ని చర్యలు తీసుకోవాలని, నిర్దేశిత 7 ఆరోగ్య పరీక్షలను చేయాలని, పిల్లల డాక్టర్లు, జనరల్ మెడిసిన్ మరియు గైనకాలజిస్టులను ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమానికి కావలసిన మందులు 11 పెట్టెలలో పంపించడం జరుగుతుందని తెలిపారు. డాక్టర్లకు స్పెషలిస్టులకు కావలసిన సదుపాయాలు కల్పించాలని ఆదేశించారు. రాష్ట్రంలో ఐదు లక్షల గృహాలకు కరెంటు, పెయింటింగ్, ఇంకుడు గుంతలు, రోడ్లు మొదలగు ఏర్పాట్లలతో 100 శాతం పూర్తయి ఉండాలని ఈ గృహాలను, ప్రతి లేఅవుట్ కు స్వాగత ద్వారము(వెల్కమ్ ఆర్చ్) ఏర్పాటు చేసుకోవాలని, ప్రభుత్వ నిర్దేశిత మార్గ సూత్రాలకు అనుగుణంగా స్వాగత ద్వారాలు నిర్మించాలని సూచించారు. రైతులకు సబ్సిడీ విత్తనాలు, సబ్సిడీ ఎరువులు అందుబాటులో ఉంచాలని కోరారు. ప్రతినెల రోడ్ సేఫ్టీ సమావేశాలు నిర్వహించి హెల్మెట్ వాడకం, సీటు బెల్టు ప్రాముఖ్యత, ఓవర్ లోడింగ్, పాఠశాల బస్సుల తనిఖీలు, మోటార్ సైకిల్ లకు రిఫ్లెక్టర్లు, రహదారి సూచికలు, హాస్పిటలు, స్కూలు, దేవాలయాలు, మసీదులు వంటి వాటి సూచికలను ఏర్పాటు చేయాలని, స్కూలు కాలేజీలు మరియు డ్రైవర్ల అసోసియేషన్లలో రోడ్డు సేఫ్టీ సూచనలు సలహాలు ప్రచారం చేయాలని ఆదేశించారు. రాష్ట్రంలో రైతులు ప్రధానమంత్రి కిసాన్ పథకం ద్వారా లబ్ధి పొందే విధంగా ఈ కే వై సీ చేయించి అన్ని చర్యలు తీసుకోవాలని జిల్లాల కలెక్టర్లకు సూచించారు. కౌలు రైతులకు సీసీఆర్ కార్డులు ఇప్పించి వారికి రుణ సదుపాయం కల్పించే చర్యలు తీసుకోవాలని అలాగే జగనన్న పాల వెల్లువ క్రింద పాడి రైతులకు స్వల్పకాలిక మరియు దీర్ఘకాలిక రుణాలు డి సి సి బి ద్వారా ఇప్పించాలని కలెక్టర్లను ఆదేశించారు. జిల్లాలో రి సర్వే పై ప్రధాన కార్యదర్శి వివరణ కోరగా కలెక్టర్ అరుణ్ బాబు మాట్లాడుతూ రీ సర్వే పనులు వేగవంతం చేస్తున్నామని తెలిపారు. జాతీయ రహదారి విస్తరణ వలన భూమి కోల్పోయిన రైతులకు అవార్డు ప్రకటించి భూమి రాశి ప్రత్యేక పోర్టల్ రైతులకు నష్ట పరిహారం అందజేయడం జరుగుతుందని తెలిపారు. స్థానిక కలెక్టరేట్లోనే వీడియో కాన్ఫరెన్స్ హాలు నందు జిల్లా కలెక్టర్ పి అరుణ్ బాబు తో పాటు జాయింట్ కలెక్టర్ కార్తీక్, డిఆర్ఒ కొండయ్య, తదితరులు పాల్గొన్నారు.



వీడియో కాన్ఫరెన్సులో పాల్గొన్న కలెక్టర్, తదితరులు

దళితులకు రక్షణ కల్పించాలి



రౌండ్‌టేబుల్ సమావేశంలో పాల్గొన్న నాయకులు

ప్రజాశక్తి-సోమందేపల్లి

కుల వివక్షతో చాకర్లపల్లి గ్రామ భూస్వామ్య పెత్తందారులు మూకుమ్మడి గా దళితుల మీద దాడి చేయడం హేయమైన సిగ్గుమాలిన చర్య అని ఈ ఘటనలో దళితులకు రక్షణ కల్పించాలని పలువురు వక్తలు డిమాండ్ చేశారు. సోమందేపల్లి మండల కేంద్రంలో ప్రభుత్వ పాత హై స్కూల్ ఆవరణంలో మానవ హక్కుల , దళిత సంఘాల ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశాన్ని గురువారం నిర్వహించారు. ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు , కాంగ్రెస్ పార్టీ మండల కన్వీనర్ గంగాధర్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన ఈ సమావేశంలో మానవ హక్కుల , దళిత సంఘా నాయకులు మాట్లాడుతూ ఈ దాడి వెనుక రెడ్డి సామజిక వర్గంలోని కొంతమంది రాజకీయ కుల దురహంకారుల కుట్ర బలంగా ఉందని ఆరోపించారు. దాడికి గురైన దళితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన ఇప్పటి వరకు అరెస్ట్ చేయకపోవడం వెనుక ఏమైనా రాజకీయ ఒత్తిళ్లు ఉన్నాయా అని అనుమానం వ్యం చేశారు. పోలీసులు చిత్తశుద్ధి గా వ్యవహరించాలని డిమాండ్ చేశారు. కిరాణా షాపుల్లో సరుకులు ఇవ్వకూడదని , వ్యవసాయ పనులకు పిలవకూడదని గ్రామంలో అనుకుంటున్నారని బాధిత దళితులు రౌండ్‌టేబుల్ సమావేశం వద్ద కన్నీరు మున్నీరు అయ్యారు. వారం రోజులు నుంచి ఇంత జరుగుతున్నా తహశీల్దార్ గ్రామాన్ని సందర్శించకపోవడం , అవగాహన సభ నిర్వహించక పోవడం చూస్తుంటే పాలకులకు దళితుల పట్ల ఎలాంటి వైఖరి ఉందో అర్థం అవుతోందని దళిత సంఘాలు ప్రశ్నించాయి. బాధితులకు న్యాయం జరిగే వరకు అవసరం అయితే న్యాయ పోరాటానికి వెళ్తామని అన్నారు. పోరాటంలో భాగంగా అక్టోబర్ 3 వ తేదీన నిందితులను అరెస్ట్ చేయాలని అన్ని దళిత సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాన్ని చేపడుతామని చెప్పారు. ఈ కార్యక్రమం లో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పెద్దన్న , కెవిపిఎస్ జిల్లా అధ్యక్ష , కార్యదర్శులు హనుమయ్య , రమణ, జిల్లా ఉపాధ్యక్షులు వెంకటేశులు , ఎస్సీ , ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు నరసింహమూర్తి, మాజీ సర్పంచి హనుమంతప్ప, మానవ హక్కుల సంఘం నియోజకవర్గ కన్వీనర్ నరసింహమూర్తి , సమాచార హక్కు చట్టం సభ్యులు ముస్తఫా , ఇండియన్ లేబర్ పార్టీ జిల్లా కార్యదర్శి లక్ష్మీనారాయణ , వైసిపి ఎస్సీ సెల్ ఈశ్వర్ , దళిత గిరిజన ఐక్య వేదిక లీగల్ అడ్వైజర్ ఈశ్వర్, సిపిఎం వడ్డే రంగప్ప , జై భీమ్ భారత్ పార్టీ నియోజకవర్గం కన్వీనర్ ఊటుకూరు నాగరాజు, జనసేన పార్టీ నాగరాజు , ఆవాజ్ మండల కార్యదర్శి మాబు, ఎంఆర్‌పిఎస్ రంగేపల్లి కదిరిప్ప , బాధితులు, చాకర్లపల్లి గ్రామ దళితులు పాల్గొన్నారు.



అంగన్వాడీకేంద్ర భవనం కూల్చివేత స్థలాన్ని పరిశీలిస్తున్న ఆర్డీవో, తదితరులు

భవనం కూల్చివేత స్థలం పరిశీలన

ప్రజాశక్తిపుట్టపర్తి రూరల్

మండల పరిధిలోని బత్తలపల్లి గ్రామంలోని అంగన్వాడీ కేంద్రానికి స్థలం ఇచ్చిన దాతలు అంగన్వాడీకేంద్రభవనాన్ని ఇటీవల కూల్చివేశారు. దీంతో ఆ స్థలాన్ని, ఆర్డీవో భాగ్యరేఖ ఐసిడిఎస్ పీడీ లక్ష్మికుమారి గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ అనుమతులు లేకుండా అంగన్వాడి భవనాన్ని కూల్చడం నేరమని దీనిపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. గతంలో అంగన్వాదీ కేంద్రానికి స్థలం ఇచ్చిన దాతలు ఆస్థలాన్ని ఆక్రమించుకోవడానికి ప్రయత్నిస్తున్నారన్నారు. ఈ భవనాన్ని లోకనాథ్ అనే వ్యక్తి కూల్చివేశారని అన్నారు. తమ ఫిర్యాదుతో భవనాన్ని కూల్చివేసిన వారిని పోలీసులు అదుపులో తీసుకున్నారని చెప్పారు. ఈ ప్రభుత్వ స్థలానికి కంచే ఏర్పాటు చేసి ఇది ప్రభుత్వానికి చెందినదని బోర్డు ఏర్పాటు చేయాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ స్థలాలు ఎవరైనా ఆక్రమించినా, ప్రభుత్వాస్తులు ధ్వంసం చేసిన అలాంటి వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిడిపిఒ గాయత్రి, పుట్టపర్తి రూరల్ ఎస్ఐ దాదాపీర్ తదితరులు పాల్గొన్నారు.

నిరుపయోగంగా ప్రభుత్వ నూతన భవనాలు

ప్రజాశక్తి మడకశిర

అధికారుల నిర్లక్ష్యంతో ప్రజాధనం వృధా అవుతోంది. ప్రభుత్వ నిధులుతో నిర్మించిన భవనాలు నిరుపయోగంగా మారాయి. మండల పరిధిలోని గౌడనహళ్లి గ్రామంలో సచివాలయ భవనం లేకపోవడంతో అధికారుల నివేదిక మేరకు గ్రామంలో సచివాలయ నిర్మాణానికి ప్రభుత్వము 40 లక్షల రూపాయలు మంజూరు చేసింది. అయితే ఆ భవనాలను సకాలంలో అనువైన స్థలంలో నిర్మించకపోవడంతో ఆ భవనం నిరుపయోగంగా మారాల్సిన పరిస్థితి ఏర్పడింది. అధికారులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తూ ఉన్నత పాఠశాల ఆవరణములో 40 లక్షల రూపాయలతో సచివాలయ భవనాన్ని నిర్మించారు. పాఠశాల ఆవరణంలో ఎలాంటి భవనాలు నిర్మించరాదని కోర్టు ఆదేశాలు ఇవ్వడంతో ఆ భవనం నిరుపయోగంగా మారింది. అదేవిధంగా రైతులకు అనుకూలంగా ఉండే విధంగా వ్యవసాయ ఉత్పత్తి కేంద్ర నిర్మాణానికి ప్రభుత్వం 21.80 లక్షల రూపాయలతో మంజూరు చేసింది. ఈ భవనం కూడా అధికారులు పాఠశాల ఆవరణంలోనే నిర్మించారు.దీంతో రైతులకు ఇది ఏమాత్రం ఉపయోగకరంగా లేకపోగా నిరుపయోగంగా దర్శనమిస్తోంది. పంచాయతీ ప్రజలకు మెరుగైన వైద్య సౌకర్యాలు కల్పించాలని ఉద్దేశంతో ప్రభుత్వం 17 లక్షల రూపాయలతో వైఎస్సార్ క్లినిక్‌ను ఏర్పాటు చేసింది. ఈ భవనం కూడా పాఠశాల ఆవరణంలోనే అధికారులు నిర్మించడంతో ఆ భవనం నిరుపయోగంగా మారింది. దాదాపు 80 లక్షల రూపాయలతో వివిధ భవనాలను ఆ పంచాయతీ కేంద్రంలో చేపడితే ఒక్క భవనం కూడా ఉపయోగంలోకి రాలేదు. పాఠశాల

అధికారుల తీరుపై విమర్శలు

ఆవరణంలో ఆ భవనాలు నిర్మించడంతో ఆ భవనాలను ఉపాధ్యాయులు తమ ఆధీనంలో ఉంచుకొని యోగాశాల, గ్రంథాలయం, ఆటల పోటీల సామగ్రి ఉంచుకోవడానికి ఏర్పాటు చేసుకున్నారు. సచివాలయంతో పాటు వివిధ విభాగాలను సరైన సౌకర్యాలు లేని అద్దె భవనంలో ఏర్పాటు చేశారు. అధికారుల నిర్లక్ష్యంతో ప్రజలు ఇబ్బందులు పడాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు చర్యలు తీసుకొని అనువైన స్థలంలో ప్రభుత్వ భవనాలను నిర్మించి ప్రజలకు అనుకూలంగా ఉండే విధంగా చూడాలని ప్రజలు కోరుతున్నారు.







పాఠశాల ఆవరణంలో సచివాలయం, ఆరోగ్యకేంద్ర, వ్యవసాయ సలహాకేంద్రం కోసం నిర్మించిన భవనాలు

ప్రజాశక్తి
www.prajasakti.com

కనకదాసు విగ్రహ ఏర్పాటుకు భూమిపూజ

ప్రజాశక్తి - గోరంట్ల

పట్టణంలో కదిరి హిందూపురం రహదారి పక్కన స్థలదాత నారాయణస్వామి ఆధ్వర్యంలో భక్త కనకదాసు విగ్రహ ఏర్పాటుకు టిడిపి జిల్లా కార్యదర్శి సాముకోటి ఆదినారాయణ గురువారం భూమి పూజ చేశారు ఈ సందర్భంగా సామకోటి ఆదినారాయణ మాట్లాడుతూ భక్త కనకదాసు జయంతి రోజును రాష్ట్ర ప్రభుత్వం సెలవు రోజుగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. కురుబ కులస్తులందరూ ఐక్యతగా ఉండి హక్కుల కోసం పోరాడాలన్నారు. ఈ కార్యక్రమంలో మండలంలోని కురుబ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కళ్యాణమండపం నిర్మాణానికి విరాళం

ప్రజాశక్తి మడకశిర

నియోజకవర్గ పరిధిలోని మండలం కాలువేపల్లి గ్రామంలో నిర్మిస్తున్న లక్ష్మీ రంగనాథ స్వామి కళ్యాణ మండపం నిర్మాణానికి విరాళాలు వెల్లువెత్తుతున్నాయి. గురువారం కర్నాటక ప్రాంతానికి చెందిన దంపతులు 50వేల రూపాయలు విరాళం అందించినట్లు ఆలయ కమిటీ నిర్వాహకులు తెలిపారు. కర్నాటక ప్రాంతం ఆనేగల్లు గ్రామానికి చెందిన రష్మీ దీపక్ దంపతులు తమ వంతుగా 50వేల రూపాయల విరాళాన్ని బ్యాంకు ఖాతాలో జమా చేసినట్లు తెలిపారు. మారుమూల ప్రాంతంలో నిర్మిస్తున్న కళ్యాణమండపం నిర్మాణానికి ఇతర రాష్ట్రాల నుండి దాతలు ముందుకు రావడంతో కళ్యాణమండపం పనులు చురుకుగా సాగుతున్నాయని ఆలయ కమిటీ నిర్వహకులు తెలిపారు. దాతలకు ఆలయ కమిటీ సభ్యులు రాజన్న, శ్రీరంగప్ప, తిమ్మప్ప, రమేష్, కాంతా రాజు, రామయ్య గౌడ్, అర్చకులు సురేష్ శ్రీకాంత్ రంగనాథ్ తదితరులు కృతజ్ఞతలు తెలిపారు.



కళ్యాణమండపం నిర్మాణానికి విరాళం ఇచ్చిన దాతలు

భగత్‌సింగ్ జయంతిని అధికారికంగా నిర్వహించాలి : ఎస్ఎఫ్ఐ

ప్రజాశక్తి-హిందూపురం

భగత్ సింగ్ జయంతిని కేంద్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి బాబావలి డిమాండ్ చేశారు. ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో స్థానిక బాలుర వసతిగృహంలో భగత్ సింగ్ 116వ జయంతి కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు. యువత, విద్యార్థులు భగత్ సింగ్ ఆశయాలతో విద్యార్థుల సమస్యల పరిష్కారానికి ఉద్యోగ సాధనకు పోరాటాలు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు చంద్రశేఖర్, శికుమార్, అభి, చరణ్, భగత్, రాంప్రసాద్, గణేష్, ప్రభుదేవు, హరీష్, గిరీష్, బానుప్రసాద్, లోకేష్‌తో పాటు వసతిగృహ విద్యార్థులు పాల్గొన్నారు.



కదిరిలో భగత్‌సింగ్ చిత్రపటం వద్ద నాయకుల నివాళి

ప్రజా సంఘాల ఆధ్వర్యంలో.... పట్టణంలో ప్రజా సంఘాల ఆధ్వర్యంలో భగత్ సింగ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని బైపాస్ రోడ్డులో ఉన్నా భగత్ సింగ్ విగ్రమానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు ఉదయ్ కుమార్, చైతన్య గంగిరెడ్డి, సుభాష్ గాంధీ, నవీన్, శ్రీరాములు, రాజరెడ్డి, మురళి దేశాయి, శివ తదితరులు పాల్గొన్నారు.

కదిరి టౌన్ : భగత్ సింగ్ స్ఫూర్తితో విద్యార్థుల హక్కుల కోసం పోరాడాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు బాబ్జాన్ పిలుపునిచ్చారు. ఎస్ఎఫ్ఐ కదిరి డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక రిపబ్లిక్ ఐటిఐ కళాశాలలో భగత్ సింగ్ 116 వ జయంతిని గురువారం నిర్వహించారు. భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు బాబ్ జాన్, యశ్వంత్, విజయ్ కుమార్ మాట్లాడుతూ భగత్‌సింగ్ లాంటి గొప్ప వ్యక్తి చరిత్రను బిజెపి ప్రభుత్వం కర్ణాటకలో పాఠ్యపుస్తకాల నుండి తీసివేయడం సిగ్గుచేటు అని అన్నారు. బిజెపి ప్రభుత్వానికి నిజమైన దేశభక్తి, జాతీయత భావాలు ఉంటే భగత్ సింగ్ కి భారతరత్న అవార్డు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు జిలాన్‌బాషా, మహేష్, అరుణ్ కుమార్, గంగరాజు తదితరులు పాల్గొన్నారు.

పర్యావరణాన్ని కాపాడుకుందాం

మడకశిర : పర్యావరణాన్ని కాపాడుకుందామని పలువురు పిలుపునిచ్చారు. మండల పరిధిలోని ఆర్ అనంతపురం ఆర్డీటీ ఏకాలజీ సెంటర్ కార్యాలయంలో గురువారం ఆసియన్ ఫ్రాటర్న్ ఎకాలజీ సెంటర్ ఏ కార్న్ ప్రోగ్రాం కౌన్సిల్ సమావేశాన్ని నిర్వహించారు. ఉమ్మడి అనంతపురం జిల్లాలోని 15 మండలాల్లో 7,757 మంది రైతులు 8,051 హెక్టార్లలో కార్బన్ సీక్వెస్ట్రేషన్ అగ్రోఫారెస్ట్రీ ప్రోగ్రాంలో నమోదు చేసుకున్నారన్నారు. దీనిద్వారా పర్యావరణాన్ని కాపాడటానికి కార్బన్ రిమూవబుల్ యూనిట్ల ద్వారా వచ్చే 20 సంవత్సరాల సంపదకు ఒక అడుగు ముందుకు వేశారన్నారు. రసాయన ఎరువులు, పురుగుమందులు వాడకుండా సహజసిద్ధమైన రీతిలో చెట్లను పెంచాలని రైతుల కౌన్సిల్ సమావేశం నిర్ణయించింది. ఈ సమావేశంలో భారతదేశ హరిత విప్లవ పితామహుడు ఎంఎస్‌స్వామినాథన్‌కు ఘనంగా నివాళులర్పించారు. ఎ.ఎఫ్.ఎకాలజీ సెంటర్‌కు చెందిన అగ్రికల్చర్ స్పెషలిస్ట్ నర్ల వీరభద్రరెడ్డి మాట్లాడుతూ స్వామినాథన్ గొప్ప వ్యవసాయ శాస్త్రవేత్త అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎకార్న్ కోఆర్డినేటర్ వి.శంకర్, సిబ్బంది ఎన్.రమేష్, సి.హనుమంతు తదితరులు పాల్గొన్నారు.

ఇళ్లపట్టాలు ఇచ్చేదాకా పోరాటం



భూపోరాటం వద్ద నాయకులు, బాధితులు

ప్రజాశక్తి- చిలమత్తూరు

ఇళ్లపట్టాలు ఇచ్చేదాకా పోరాటం కొనసాగిస్తామని నాయకులు, బాధితులు అన్నారు. ఇళ్లస్థలాలు ఇవ్వాలన్న డిమాండ్‌తో గురువారం కూడా తమ ఆందోళన కొనసాగించారు, పండుగ రోజు కూడా వారు చేస్తున్న పోరాటాన్ని పలువురు అభినందించారు. ఈ పోరాట కేంద్రం హైవేకి దగ్గరగ ఉండటంతో అటుగా వెల్లే ప్రయాణికులు సైతం ప్రశంశిస్తున్నారు. ఈ సందర్భంగా భగత్ సింగ జయంతి వేడుకలను భూస్వాదీన పోరాట కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. భగత్ సింగ్ స్ఫూర్తితో పోరాటాన్ని ముందుకు తీసుకెళ్తామనివ్యకాసం జిల్లా అధ్యక్షుడు ప్రవీన్ కుమార్ అన్నారు. పోరాటంలో 50 శాతం వరుకు మైనారిటీలు ఉన్నారని పండుగను కూడా లెక్క చేయకుండా పోరాటంలో పాల్గొనడం వెనుక వారు ఇళ్ల లేక ఎన్ని కష్టాలు పడ్డారో అర్థం అవుతుందని అన్నారు.ఈ కార్యక్రమం లో సిపిఎం నాయకులు రామచంద్ర, శివకుమార్, మణిస్వామి, రహంతుల్లా, హనీఫ్, రియాజ్, ఆనంద్, చరణ్, ఇర్షాద్, అంజి తదితరులు పాల్గొన్నారు.

30న కలెక్టరేట్ ఎదుట ధర్నా

ప్రజాశక్తి ధర్మవరం టౌన్

దీర్ఘకాలికంగా ఉన్న ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలని ఈ నెల 30న సత్యసాయి జిల్లాకలెక్టరేట్ వద్ద నిర్వహించే ధర్నాను విజయవంతం చేయాలని ఏపీటీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కోనంకి అశోక్‌కుమార్ పిలుపు నిచ్చారు. ఈమేరకు స్థానిక ఎన్జీవో హోంలో గురువారం ఏపీటీఎఫ్ ధర్మవరం జోనల్ సర్వసభ్యసమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిదులుగా ఏపీటీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కోనంకి అశోక్‌కుమార్, రాష్ట్ర ఆడిట్ కన్వీనర్ బీకే ముత్యాలప్పులు హాజరై ప్రసంగించారు. ఈ సమావేశంలో ఏపీటీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు శ్రీనివాసులు, జిల్లా కార్యదర్శి సానే రవీంద్రారెడ్డి, మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు శివానంద తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మిలాద్ ఉన్ నబి వేడుకలు



హిందూపురంలో శాంతిర్యాలీ

ప్రజాశక్తి - హిందూపురం

పట్టణంలో మిలాదున్ నబీ వేడుకలు గురువారం వైభవంగా జరిగాయి. మేళాపురం జామియా మసీదు కమిటీ, ముక్కడిపేట గౌసియా మసీదు కమిటీ, రహమత్‌పురం యువజన కమిటీల ఆధ్వర్యంలో ముస్లీం సోధరులకు పవిత్రమైన మక్కా, మదీనాల నమూనాలతో పురవీధుల్లో వైభవంగా ఊరేగింపు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ సర్కిల్‌లో నిర్వహించిన బహిరంగ సభలో మౌలానాలు షాహీద్ రజా, అబ్దుల్ రజాక్ సాహెబ్‌లు మిలాదున్ నబీ వేడుకలు గురించి వివరించారు. అనంతరం ఉమర్ ఫారూఖ్ ఖాన్ ఆధ్వర్యంలో ప్రవక్త బోదనల గోడ పత్రికలను విడుదల చేశారు. విశ్రాంత టెలిఫోన్ ఉద్యోగి మహాబూబ్ దౌల ఆధ్వర్యంలో అల్పహారాన్ని అందించారు. ఎన్టీఆర్ సర్కిల్‌లో ఆర్ఎంఎస్ షఫీవుల్లా ఆధ్వర్యంలో అందరికి మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే అబ్దుల్ ఘని, గౌసియా మసీదు ముతవల్లి రహమతుల్లా సేట్, మహబూబ్ దౌలా, రఫీక్ సేట్, ఫారూఖ్ సేట్, మేళాపురం జామీయ ముతవల్లి అమనుల్లా, సాని ముతవల్లి దాదా మహమ్మద్, సెక్రటరీ సాదిక్, జాయింట్ సెక్రెటరీ సయ్యద్ షహబుద్దిన్, క్యాషియర్ బాబా ఫక్రొద్దిన్ తదితరులు పాల్గొన్నారు. జిల్లాలోనే సున్నితమైన ప్రాంతం హిందూపురం కావడంతో పట్టణ సిఐల ఆధ్వర్యంలో ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేశారు.

ధర్మవరం టౌన్ : మహమ్మద్ ప్రవక్త జయంతిని పురస్కరించుకుని ముస్లిం సోదరులు పట్టణ పురవీధులలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీకి ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డిని ముస్లిం సోదరులు పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. దర్గాలో ఎమ్మెల్యే కేతిరెడ్డి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ కార్యక్రమంలో మైనారిటీ నాయకులు చాంద్‌బాషా, సుబహాన్, ఎస్పీ బాషా, కరీం, కష్ణాపురం మీర్, అత్తార్ జిలాన్ బాషా, జాకీర్, ఇనయతుల్లా, సరితాలబాష, తొండమాల రవి తదితరులు పాల్గొన్నారు.

పెనుకొండ : మిలాదున్నబీ సందర్భంగా పట్టణంలోని దర్గా సర్కిల్ వద్ద అల్-కౌసర్ సేవ సంస్థ అధ్యక్షులు అహమ్మద్ హుస్సేన్ ఆధ్వర్యంలో నగర పంచాయతీ పారిశుధ్య మహిళా కార్మికులకు చీరలు పంపిణీ చేశారు. మాజీ ఎమ్మెల్యే బికె. పార్థసారథి చేతుల మీదుగా కార్మికులకు చీరలు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు కురుబ కృష్ణమూర్తి, చిన్న వెంకటరాముడు, హుజూర్, షౌకత్, రామలింగ, లక్ష్మినారాయణ, పోతి రెడ్డి, సిద్దయ్య, సిద్దలింగప్ప, రవిశంకర్, మైనారిటీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కదిరి అర్బన్ : మిలాదున్నబీ సందర్భంగా స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి యందు పురిటి పిల్లలకు దుస్తులు, బాలింతలకు బ్రెడ్లు, పండ్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ఏపీ మెప్మా అధ్యక్షులు హాజీ ఖాదర్ భాషా, వైద్యులు హుస్సేన్ కమిటీ సభ్యులు చాంద్ బాషా, ఇనాయతుల్ల, నీసార్ రహమతుల్లా ,అస్లాం అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

పెనుకొండ :మిలాద్ ఉన్ నబీ సందర్భంగా ముస్లిం సోదర సోదరీమణులకు పెనుకొండ ఎమ్మెల్యే శంకర్ నారాయణ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా గురువారం పట్టణంలోని దర్గా సర్కిల్ నందు ముస్లిం సోదరులు నిర్వహించిన జూలూస్ శాంతి ర్యాలీ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నగర పంచాయతీ చైర్మన్ ఉమర్ ఫరూక్, వైసిపి స్థానిక ప్రజాప్రతినిధులు, ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కదిరి అర్బన్ : త్యాగనిరతికి ప్రతిబింబం మహమ్మద్ ప్రవక్త జీవితమని మత పెద్దలు, పలు రాజకీయ పార్టీల నాయకులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా నియోజకవర్గ ప్రజలకు మత పెద్దలు రాజకీయ పార్టీ నాయకులు మిలాదున్ నబీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పట్టణంలో శాంతిర్యాలీ నిర్వహించారు.

కదిరి టౌన్ : మిలాదున్నబిని పురస్కరించుకుని కదిరి పట్టణంలో ఈద్ ఏ మిలాద్ ఉన్ నబి జూలూస్ శాంతి ర్యాలీ నిర్వహించారు.ఈ ర్యాలీలో ముస్లిం సోదరలతో కలిసి మాజీ శాసనసభ్యులు కందికుంట వెంకట ప్రసాద్, ఎంఎస్ పార్థ సారథి, అత్తార్ బాంద్‌బాషా, వైసిపి నాయకులు పూల శ్రీనివాస్ రెడ్డి, బత్తల వెంకటరమణ, సాదత్ అలీ ఖాన్, పవన్ కుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. మిలాద్ ఉన్ నబి వేడుకల సందర్భంగా పట్టణ పోలీసులు ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేశారు. రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు.

రోడ్డు ప్రమాదంలో టీడీపీ కార్యకర్త మృతి

ధర్మవరం టౌన్ : పట్టణంలోని సిరికల్చర్ కార్యాలయం ఎదురుగా గురువారం జరిగిన రోడ్డు ప్రమాదంలో టిడిపి సీనియర్ కార్యకర్త మృతిచెందాడు. రోడ్డు దాటుతున్న లక్ష్మిచెన్నకేశవపురానికి చెందిన టిడిపి సీనియర్ కార్యకర్త కుంటిమల వెంకటయ్య (59)ను లక్ష్మిచెన్నకేశవపురం నుంచి వస్తున్న ఆర్టీసీ అద్దె బస్సు ఢీకొంది. ఈ ప్రమాదంలో వెంకటయ్య అక్కడికక్కడే మృతిచెందాడు. మృతునికి భార్య పుష్పలత, కుమార్తె అనురాధ, కుమారుడు ప్రసాద్ ఉన్నారు. ఈ మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

కొవ్వొత్తులతో నిరసన ర్యాలీ

కదిరి అర్బన్ : శాసనసభలో జిపిఎస్ ఆమోదం పట్ల ఏపీటీఎఫ్ 1938 ఆధ్వర్యంలో కదిరిలో కొవ్వొత్తులతో నిరసన ర్యాలీ చేపట్టి జిపిఎస్ ఆమోదపు పత్రాలని దగ్ధం చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీటీఎఫ్ 1938 సత్యసాయి జిల్లా అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు బడా హరిప్రసాద్ రెడ్డి,కాలువ సురేంద్ర, అదనపు ప్రధాన కార్యదర్శి వెంకటేష్ బాబు, స్టేట్ కౌన్సిలర్ నర్సిరెడ్డి, విజయ శేఖర్ రెడ్డి,గోపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గ్రామస్థాయి నుంచి పార్టీని బలోపేతం చేద్దాం

ధర్మవరం టౌన్ : జనసేన పార్టీని గ్రామస్థాయి నుండి బలోపేతం చేద్దామని ఆ పార్టీ రాష్ట్ర ప్రధానకార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి కార్యకర్తలకు పిలుపు నిచ్చారు. గురువారం తన స్వగృహంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో చిలకం మధుసూదన్ రెడ్డి జనసేన పార్టీ కార్యాలయంనుండి వచ్చిన గాజు గ్లాసును, పార్టీ నోటు పుస్తకాలను, బ్యాగులను జనసేన కార్యకర్తలకు, వాలంటీర్లకు పంపిణీచేశారు.

రాష్ట్రస్థాయి బాస్కెట్‌బాల్ పోటీలకు ధర్మవరం క్రీడాకారులు

ధర్మవరం టౌన్ : అనంతపురం లోని ఆర్ట్స్ కళాశాల క్రీడామైదానంలో ఈనెల 17న నిర్వహించిన బాస్కెట్‌బాల్ పోటీలలో ధర్మవరం క్రీడాకారులు ప్రతిభ కనబరచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారని బాస్కెట్‌బాల్ అసోషియేషన్ అధ్యక్షులు మేడాపురం రామిరెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రటరీ శెట్టిపి జయచంద్రారెడ్డి తెలిపారు. ధర్మవరానికి చెందిన క్రీడాకారులు కిరణ్మయి, సల్మా, వీరసం జయకుమార్‌రెడ్డి బాస్కెట్‌బాల్ క్రీడా పోటీల్లో ప్రతిభ కనబరచి ఉమ్మడి అనం తపురం జిల్లా జట్టు తరపున రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారన్నారు. ఈ విద్యార్థులు శుక్రవారం నుండి అక్టోబరు 2వ తేదీ వరకు పశ్చిమగోదావరి జిల్లాలో జరిగే 3వ ఆంధ్రప్రదేశ్ సీనియర్ ఇంటర్ డిస్ట్రిక్ట్ బాస్కెట్బాల్ పోటీల్లో పాల్గొంటారని వారు తెలిపారు.

జగనన్న ఆరోగ్య సురక్ష పోస్టర్లు విడుదల

పెనుకొండ : ఈ నెల 30 వ తేదీ నుండి అక్టోబర్ 31 వ తేదీ వరకు ప్రతి సచివాలయ పరిధిలో జరిగే జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి సంబందించిన పోస్టర్లను పెనుకొండ ఎమ్మెల్యే శంకర్ నారాయణ విడుదల చేశారు. పట్టణంలోని ఎమ్మెల్యే కార్యాలయంలో నియోజకవర్గంలోని ప్రజాప్రతినిధులు ,వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో భాగస్వాములు కావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని ప్రజా ప్రతినిధులు, ముఖ్య నాయకులు,జెసిఎస్ కన్వీనర్లు తదితరులు పాల్గొన్నారు.

చలో విజయవాడకు తరలిన కెవిపిఎస్ నాయకులు

హిందూపురం : దళిత సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తు శుక్రవారం విజయవాడలో కెవిపిఎస్ ఆధ్వర్యంలో విజయవాడలో జరుగుతున్న మహా ధర్నాలో పాల్గొనడానికి కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి రమణ ఆధ్వర్యంలో నాయకులు ధర్మవరం నుంచి విజయవాడకు బయలుదేరి వెళ్లారు. ఈ సందర్భంగా రమణ మాట్లాడుతు స్వాతంత్రం వచ్చి 76 సంవత్సరాలు పూర్తి చేసుకున్న కుల వివక్ష అనేక రూపాల్లో విలయతాండవం చేస్తోందన్నారు. దళితుల చట్టాలను నీరుగార్చే పద్ధతిని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్నాయని విమర్శించారు. దళితులు, దళిత సంఘాలు ప్రజా సంఘాలు, ఉద్యోగ సంఘాలు ఐక్యంగా ఉద్యమించి దళిత చట్టాలను కాపాడుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు పెద్దన్న, హనుమయ్య, రాజగోపాల్, నారాయణ, మల్లికార్జునతో పాటు దాదాపు 150 మంది వరకు విజయవాడకు వెళ్లారు.

గుర్రం జాషువా జయంతి

పెనుకొండ : పట్టణంలోని ఆర్ అండ్ అతిధిగృహం వద్ద బహుజన చైతన్య వేదిక ఆధ్వర్యంలో పద్మభూషన్ గుర్రం జాషువా జయంతి ని గురువారం ఘనంగా నిర్వహించారు. చడం జరిగింది. ఈ సందర్భంగా గుర్రం జాషువా చిత్ర పటానికి పూల మాల వేసి ఘన నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో బహుజన చైతన్య వేదిక వ్యవస్థాపక అధ్యక్షులు, హై కోర్టు అడ్వకేట్ శివరామకృష్ణ, బహుజన చైతన్య వేదిక సభ్యులు రవికుమార్, రామకృష్ణ, మీడియా ప్రతినిధి క్రిష్టఫర్, కదిరిప్ప, తిమ్మాపురం నరసింహులు, రాంపురం రామాంజినేయులు తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించే దాకా పోరాటం

హిందూపురం : నీలకంఠపురం శ్రీరామిరెడ్డి గ్రామీణ నీటిపారుదల విభాగంలో విధులు నిర్వహిస్తున్న కార్మికుల సమస్యలను పరిష్కరించే వరకు దీక్షలను విరమించే ప్రశక్తే లేదని కార్మికులు హెచ్చరించారు.కార్మికుల సమస్యలను పరిష్కరించి, న్యాయం చేయాలని డిమాండ్ చేస్తు గురువారం పట్టణంలోని గ్రామీణ నీటి పారుదల శాఖ కార్యాలయం ముందు కార్మికులు రీలే దీక్షలు చేపట్టారు. ఈ సందర్భంగా యూనియన్ నాయకులు సోమశేఖర్ మాట్లాడుతు హిందూపురం డివిజన్‌లో పనిచేస్తున్న కార్మికులకు ఐదు నెలల బకాయితో పాటు 18 నెలల పిఎఫ్ బకాయిలు, అఇప్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు నాగేంద్ర, నారాయణప్ప, గిరీష్, బాలకృష్ణ, మురళి, కార్మికులు పాల్గొన్నారు.

కుల గణనతో బిసిలకు ఊపిరి : వైసిపి

ప్రజాశక్తి-హిందూపురం

కుల గణనతో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్నా బిసిలందరికి రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ఊపిరి పోశారని వైసిపి ఇన్‌చార్జ్ దీపిక వేణు రెడ్డి అన్నారు. గురువారం స్థానిక వైసిపి కార్యాలయంలో దీపిక విలేకరులతో మాట్లాడారు. బీసీ కుల గణన పట్ల రాష్ట్ర శాసనసభ సమావేశాల్లో చర్చించడం శుభపరిణామం అన్నారు. బీసీ సామాజిక వర్గాల ఆశయాలకు రాష్ట్ర శాసనసభ సాక్షిగా ఊపిరి పోశారన్నారు. ఇప్పటికే బీసీ కులాలకు జగనన్న ప్రభుత్వం ప్రవేశపెట్టిన అనేక సంక్షేమ పథకాల పట్ల అందరూ సంతృప్తికరంగా ఉన్నారని అన్నారు.. బీసీ కుల గణన పట్ల ప్రత్యేక శ్రద్ధ కనపరిచిన సీఎంతో పాటు మంత్రి పెది రెడ్డి రామచంద్రా రెడ్డి, బిసి సంక్షేమ శాఖ మంత్రి వేణు గోపాలకృష్ణలకు ఈ సందర్భంగా దీపిక కృతజ్ఞతలు తెలిపారు.

చంద్రబాబును విడుదల చేయాలి

అరెస్టుకు వ్యతిరేకంగా కొనసాగుతున్న దీక్షలు



పెనుకొండలో అర్ధనగ్నంగా నిరసన దీక్ష చేస్తున్న బికె, తదితరులు



పుట్టపర్తిలో ఉరితాళ్లు వేసుకుని నిరసన వ్యక్తం చేస్తున్న పల్లె, తదితరులు

ప్రజాశక్తి చెన్నేకొత్తపల్లి

చంద్రబాబు నాయుడు అరెస్టుపై అందరికంటే ఎక్కువగా బీసీలు తీవ్రంగా స్పందిస్తున్నారని మాజీ మంత్రి పరిటాల సునీత అన్నారు. చంద్రబాబు అరెస్టుకు వ్యతిరేకంగా చెన్నేకొత్తపల్లి మండల కేంద్రంలో గురువారం జరిగిన రిలే దీక్షల్లో వాల్మీకులు పాల్గొన్నారు. ప్రభుత్వ తీరుపై వాల్మీకులు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి పరిటాల సునీత పాల్గొని వాల్మీకులకు కృతజ్ఞతలు తెలిపారు. జిల్లాలో వాల్మీకులంతా వైసిపి నాయకులకు రానున్న ఎన్నికల్లో బుద్ధి చెబుతారని అన్నారు.

ధర్మవరం టౌన్ : చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టును రాష్ట్రమంతా వ్యతిరేకిస్తున్నారనితెలుగు మహిళ నియోజకవర్గ అధ్యక్షురాలు ముత్తుకూరు బీబీ అన్నారు. చంద్రబాబు అరెస్టును వ్యతిరేకిస్తూ 16వ రోజు గురువారం తెలుగుమహిళలు స్థానిక తహశీల్దార్ కార్యాలయం ఎదుట రిలే నిరాహారదీక్షలు చేపట్టారు. ఈ సందర్భంగా పట్టణంలో పలువురు వారి దీక్షకు మద్దతు తెలుపుతూ సంతకాలు చేశారు.

అగళి : చంద్రబాబు అరెస్టును వ్యతిరేకిస్తూ మండల కేంద్రమైన అగళి లో గురువారం మాజీ ఎమ్మెల్యే ఈరన్న ఆధ్వర్యంలో నిరసన దీక్ష చేపట్టారు. కళ్లకు గంతలు కట్టుకొని రిలే నిరాహారదీక్ష కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో నాయకులు రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

పెనుకొండ : జగన్ కు ప్రజలు తగిన బుద్ధి చెబుతారని టీడీపీ జిల్లా అధ్యక్షులు బికె.పార్థసారథి పేర్కొన్నారు. చంద్రబాబు అక్రమ అరెస్టు కి నిరసనగా గురువారం పట్టణంలోని అంబేద్కర్ సర్కిల్‌లో బికె. పార్థసారథి ఆధ్వర్యంలో 16 వ రోజు అర్ధ నగ్నంగా సామూహిక రిలే నిరాహార దీక్ష చేపట్టారు.ఈ సందర్భంగా పార్థసారథి మాట్లాడుతూ న్యాయస్థానాలపై తమ కు పూర్తి నమ్మకం ఉందని ఖచ్చితంగా చంద్రబాబు నాయుడు తొందరలోనే బయటకు వస్తారని అన్నారు..ఈ రిలే నిరాహార దీక్షకు సిపిఐ నాయకులు సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు కురుబ కృష్ణమూర్తి, చిన్న వెంకటరాముడు, శ్రీనివాసులు, రామలింగ, రఘు వీర, అశ్వర్థనారాయణ, హుజూర్, సిద్దయ్య, సిద్దలింగప్ప తదితరులు పాల్గొన్నారు.

మడకశిర: చంద్రబాబు అరెస్టును వ్యతిరేకిస్తూ నియోజకవర్గ పరిధిలోని కళ్ళు మరి గ్రామంలో గురువారం తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఇంచార్జ్ గుండుమల తిప్పేస్వామి ఆధ్వర్యంలో నిరాహార దీక్ష చేపట్టారు. రిలే నిరాహారదీక్ష కార్యక్రమంలో పాల్గొన్న మాజీ మంత్రి పరిటాల సునీత నియోజకవర్గ ఇంచార్జ్ గుండుమల తిప్పేస్వామి మాట్లాడుతూ రాష్ట్రంలో రాక్షసపాలన సాగుతోందన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ శ్రీనివాసమూర్తి, రాష్ట్ర డిఎన్‌టియుసి కార్యదర్శి గురుమూర్తి, మండల కన్వీనర్లు లక్ష్మీనారాయణ, మద్దనకుంటప్ప, దాసిరెడ్డి, పట్టణ అధ్యక్షుడు మనోహర్, రామగిరి కన్వీనర్ సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

పెనుకొండ : రాష్ట్రంలో మైనార్టీలకు అన్యాయం చేసిన వ్యక్తి జగన్ మోహన్ రెడ్డి అని టీడీపీ రాష్ట్ర నాయకులు జకీవుల్లా పేర్కొన్నారు. చంద్రబాబు అక్రమ అరెస్టుకు నిరసన అనంతపురం పట్టణంలోని దర్గా వద్ద నుండి పెనుకొండ బాబయ్య స్వామి దర్గా వరకు అనంతపురం మాజీ ఎంపీ సైఫుల్లా కుమారుడు జకీవుల్లా చేపట్టిన పాదయాత్ర నాలుగవరోజు పెనుకొండకు చేరుకుంది.ఈ సందర్భంగా పట్టణంలోని ఎన్టీఆర్ సర్కిల్ వద్ద జకీవుల్లా కు టీడీపీ రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి సవితమ్మ ఘన స్వాగతం పలికారు. అనంతరం దర్గా వరకు పాదయాత్ర చేపట్టి బాబయ్య స్వామి కి పూలచాదర్‌ను సమర్పించి దర్గా లో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కదిరి మాజీ ఎమ్మెల్యే అత్తార్ చాంద్‌బాషా, టీడీపీ రాష్ట్ర నాయకులు కె. లక్ష్మీపతి, మురళి రాయల్, చంద్ర దండు ప్రకాష్ నాయుడు, వెంకటేశ్వరరావు, కష్ణకుమార్, నాగేంద్ర, ప్రకాష్, మణికంఠ తదితరులు పాల్గొన్నారు.

పుట్టపర్తి అర్బన్ : చంద్రబాబు అక్రమ అరెస్టును నిరసిస్తూ టిడిపి కార్యాలయం ముందు ఆ పార్టీ శ్రేణులు మెడకు ఉరితాళ్లు బిగించుకుని నిరసన తెలిపారు. టిడిపి శ్రేణులు చేపట్టిన రిలే నిరాహార దీక్షలు గురువారానికి 17వ రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి, నాయకులు మెడకు ఉరి తాళ్లు బిగించుకొని వినూత్న రీతిలో నిరసన తెలిపారు. అనంతరం పల్లె మాట్లాడుతూ చంద్రబాబును కుట్రపూరితంగా వైసిపి ప్రభుత్వం అరెస్టు చేయించిందన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు మహమ్మద్ రఫీ, సామకోటి ఆదినారాయణ, ఎల్ఐసి నరసింహులు, పుల్లప్ప, శ్రీనివాసులు, లావణ్య, మాధవి తదితరులు పాల్గొన్నారు.



మడకశిరలో నిరసన దీక్షలో గుండుమల, పరిటాల సునీత, తదితరులు

కదిరి టౌన్ : చంద్రబాబు నాయుడు వెన్నంటే బీసీ కులాలు ఉన్నాయని టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జికందికుంట వెంకటప్రసాద్ అన్నారు. చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టును నిరసిస్తూ కందికుంట ఆధ్వర్యంలో కదిరి పట్టణంలో మున్సిపల్ కార్యాలయం వద్ద చేపట్టిన రిలే నిరాహార దీక్షలు 18వ రోజు కొనసాగాయి. మేము సైతం బాబుతో అంటూ కదిరి నియోజకవర్గం కల్లు గీత కార్మికులు గౌడ సంఘం ఆధ్వర్యంలో శిబిరం వద్దకు చేరుకొని సంఘీభావం ప్రకటించారు. ఈకార్యక్రమంలో ఈడిగ, కల్లుగీత, గౌడ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ముదిగుబ్బ : చంద్రబాబు అరెస్టును వ్యతిరేకిస్తూ ఈ విషయంపై ప్రజలకు అవగాహన కల్పించడానికి టిడిపి నాయకులు మండలకేంద్రంలో పర్యటించారు. క్లస్టర్ ఇన్‌ఛార్జి తుమ్మల మనోహర్, చికెన్ తిరుపాలు, బాసినేని లక్ష్మీనారాయణ, గడ్డం మోహన్, గోనుగుంట్ల రామాంజనేయులు, ఉత్తమ నాయుడు, రియాజ్, రాధమ్మ, గంగిరెడ్డిపల్లి నాయుడు, ప్రతాప్, కొలసాని చంద్ర, స్టూడియో అశోక్ , గోపాల్, నాగార్జున, రెడ్డప్ప, వెంకటపతి, మరియు తెలుగు ప్రొఫెషనల్ వింగ్ సభ్యుడు సురేంద్ర తదితరులుజీ కార్యక్రమంలో పాల్గొన్నారు

బుక్కపట్నం : చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టు నిరసిస్తూ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో గురువారం మండల కేంద్రంలో సంతకాల సేకరణ చేపట్టారు. ఈ కార్యక్రమంలో టిడిపి సత్య సాయి జిల్లా కార్యదర్శి సామకోటి ఆదినారాయణ, మండల కన్వీనర్ మల్లిరెడ్డి,ఎస్సీ సెల్ నియోజవర్గ అధ్యక్షులు యశోద రాయుడు, తెలుగు మహిళా అధ్యక్షులు లావణ్య గౌడ్ , నాయకులు వెంకట రాముడు, బాలు, సయ్యద్ బాషా తదితరులు పాల్గొన్నారు.